ప్రజాశక్తి

శనివారం 30 ఆగష్టు 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ఎరువులపై మానిటరింగ్‌కు కంట్రోల్‌రూమ్

హెల్ప్‌లైన్ నెంబర్ 8247040131

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలోని రైతాంగం ఎరువుల కోసం ఇబ్బందులు పడుతున్నట్లు వెల్లడవుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి ఆదేశాల మేరకు కలెక్టరేట్‌లో ఎరువులపై మానిటరింగ్ కంట్రోల్ రూమ్‌ని ఏర్పాటు చేశారు. రైతులు ఫిర్యాదు చేసేందు కోసం హెల్ప్‌లైన్ సెల్ ఫోన్ నెంబర్: 8247040131ను కేటాయించారు. యూరియా, ఇతర ఎరువులు అందుబాటులో లేకపోతే రైతులు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ ప్రకటించారు.

విమానాశ్రయం ఎక్కడ.?

- దొనకొండ సమీపంలో బాదాపురం వద్ద 2,149 ఎకరాలు గుర్తించినట్లు వీడియోకాన్ఫరెన్స్‌లో జేసీ నివేదన
- మరో వైపు ఒంగోలు విమానాశ్రయం భూసేకరణపైనే ప్రజాప్రతినిధుల తర్జనభర్జన

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

విమానాశ్రయం జిల్లాలో ఎక్కడ పెడతారు? ఒంగోలు సమీపంలోనా? లేక దొనకొండ వద్దనా? ఈ ప్రశ్నలు ఎందుకు తలెత్తుతున్నాయంటే శుక్రవారం నాడు జరిగిన వీడియోకాన్ఫరెన్స్‌లో జేసీ జిల్లాలో భూసేకరణలు, ఇతర అంశాలపై నివేదిస్తూ దొనకొండ మండలం బాదాపురం వద్ద 2,149 ఎకరాలు విమానాశ్రయం నిర్మాణానికి గుర్తించినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదించారు. ఒంగోలు విమానాశ్రయం విషయం చర్చకు రాలేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో దొనకొండ వద్ద విమానాశ్రయం అవసరమా? ఎవరు అక్కడ విమానాశ్రయం కావాలని అడిగారు? అన్నదే ప్రశ్న. నిజంగా భూములను సేకరించి విమానాశ్రయం పెట్టాల్సిన అవసరం ఉందా? అన్నదే ఇప్పుడు ప్రశ్న. దొనకొండ వద్ద బ్రిటీష్‌కాలం నాటి విమానాశ్రయం ఉంది. అదే నిరుపయోగంగా ఉంది. వాస్తవానికి గతంలో ఇక్కడ పరిశ్రమల కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. అందులో భాగంగానే అనేక ప్రాజెక్టులు తెరపైకి వచ్చాయి. హెలికాప్టర్ల పరిశ్రమ కూడా పెడుతున్నట్లు ప్రచారం సాగింది. అనేక కంపెనీలు కూడా వచ్చి ఇక్కడ స్థలాలను పరిశీలించి పరిశ్రమలు పెట్టేందుకు సన్నాహాలు చేశాయి. ఇవన్నీ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే జరిగాయి. తర్వాత వైసిపి వచ్చాక అన్నీ మరుగునపడ్డాయి. ఇప్పుడు మళ్లీ అప్పట్లో ప్రతిపాదిత ప్రాజెక్టులకు కదలిక వచ్చింది. పరిశ్రమలు ఏమీ లేకుండా ఇప్పుడు బాధాపురం వద్ద విమానాశ్రయం పెడితే అక్కడకు వెళ్లి ఎవరు ఎక్కుతారన్నదే ప్రశ్న. పారిశ్రామిక వాడగా అభివృద్ధి చెందాక ఇక్కడ విమానాశ్రయం పెట్టినా పర్వాలేదు. అయితే అందుకు భిన్నంగా అక్కడ ఏమీ లేకుండానే విమానాశ్రయం నిర్మాణానికి భూములను గుర్తించడం ఎందుకు? రైతులను ముంచడానికి తప్ప.. మరే ప్రయోజనం లేదన్న చర్చ సాగుతోంది. ఇప్పటికే అక్కడ సేకరించిన ▶ 2లో

వినాయక లడ్డూ రూ.30,00,116

ప్రజాశక్తి-సిఎస్‌పురం

మండలంలోని అయ్యలూరివారిపల్లిలో శుక్రవారం గణేష్ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా లడ్డూ వేలం పాట నిర్వ హించారు. ఈ వేలం పాటలో గ్రామానికి చెందిన పాలుగుళ్ల మోహన్‌రెడ్డి రూ.30,00,116కు పాడి లడ్డూను దక్కించుకున్నారు.

వినాయక లడ్డూతో మోహన్‌రెడ్డి

ఎస్ఎఫ్ఐ విద్యా పరిరక్షణ సైకిల్ యాత్రలో పాల్గొన్న నేతలు

పాఠశాలల విలీనంతో

పేదలు చదువుకు దూరం

3లో ▲

మాతృభాష అభివృద్ధికి కృషి చేయండి

జేసీ గోపాలకృష్ణ

5లో ▲

బుల్లెట్ రైలు కారిడార్‌లో ఒంగోలు

ఎలైన్‌మెంటుకు ప్రాథమిక ఆమోదం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మనకూ బుల్లెట్ రైళ్లు రానున్నాయా? వస్తే ఇక ప్రయాణం రోజుల్లో ఉన్నది కాస్తా గంట ల్లోనే సాధ్యమవుతుంది. రైల్వే శాఖ చేపట్టిన బుల్లెట్ రైళ్ల కారిడార్‌లో ఒంగోలు ఉంది. హైదారాబాద్ నుంచి అమరావతి మీదుగా చీరాల, ఒంగోలు మీదుగా చెన్నయ్‌కు బుల్లెట్ రైలు కారిడార్‌కు ఎలైన్‌మెంట్‌కు ప్రాథమిక ఆమోదం లభించింది. దీంతో ఎప్పటికైనా ఈ మార్గంలో బుల్లెట్ ట్రైన్ రానుంది. ఇదే జరిగితే రైలు ప్రయాణికులకు గంటల తరబడి రైళ్లలో ప్రయాణించే తిప్పలు ▶ 2లో

జాతీయ క్రీడా దినోత్సవం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడు మండలం మాచవరం జిల్లాపరిషత్ హైస్కూల్‌లో జాతీయ క్రీడా దినోత్సవం శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు సురేష్ మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. చదువుతో పాటు క్రీడలూ అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయుడు శివరామప్రసాదు పాల్గొన్నారు.

ఒంగోలు సిటీ : హాకీ మాంత్రికుడు, మేజర్ ధ్యాన్‌చంద్ సేవలు చిరస్మరణీయమని ఆంధ్రకేసరి యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం హెచ్‌ఒడి ప్రొఫెసర్ ఎన్. నిర్మలామణి తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం, ధ్యాన్‌చంద్ 120వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ఎకెయు ఒఎస్‌డి ప్రొఫెసర్ జి. రాజమోహన్‌రావు, అధ్యాపకులు, క్రీడాకారులు, పాల్గొన్నారు.

ముద్దిపాడు : మండల పరిధిలోని కారుమూడివారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించారు. విజేతలకు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ చేతుల మీదుగా మెడల్స్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండవ ప్రభాకర్, పాఠశాల కమిటీ చైర్మన్ రవికుమార్, దాతలు సంజీవరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, శివరామకష్ణారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.మాధవీలత, పి. విజయకుమార్ పాల్గొన్నారు.

పొగాకు సాగు చేయొద్దు

ప్రజాశక్తి-టంగుటూరు

2025-26 సంవత్సరానికి నల్ల, తెల్ల పొగాకు నర్సరీలు, పంట సాగు చేస్తే చర్యలు తప్పవని జరుగుమల్లి తహాశీల్దారు పి.మురళీ హెచ్చరించారు. మండల స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహాశీల్దారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు తెల్ల పొగాకు, నల్ల పొగాకు నారు ఉత్తత్పి చేయరాదని తెలిపారు. తెల్ల, నల్ల పొగాకు సాగును నిషేధించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జరుగుమల్లి ఎస్ఐ మహేంద్ర, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కావ్య తదితరులు పాల్గొన్నారు

విమానాశ్రయం ఎక్కడ.?

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ భూముల్లో ఏపిఐఐసీ రోడ్లు వేసింది. ప్లాట్లు తయారు చేశారు. ఒక్కటంటే ఒక్క పరిశ్రమ కూడా రాలేదు. భూములన్నీ నిరుపయోగంగానే ఉన్నాయి. ఇక ఒంగోలులో విమానాశ్రయం ఏర్పాటును అందరూ స్వాగతిస్తున్నారు. బెంగుళూరు, విజయవాడ, హైదరాబాద్ వెళ్లేందుకు వ్యాపారులు, రాజకీయ నేతలకు ఇక్కడ అవసరం ఉంది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా ఒంగోలులో విమానాశ్రయం కోరుతున్నారు. బుధవారం నాడు కూడా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ జేసీ గోపాలకృష్ణను కలిసి విమానాశ్రయం పనులు వేగవంతం చేయాలని కోరారు. ఇటీవల ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల కూడా అక్కడ భూములను సందర్శించారు. ఎన్ని చేసినా అక్కడ భూసేకరణ జరగాలి. అందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలి. ఇందుకోసం 650 ఎకరాల వరకూ సేకరించాల్సి ఉంది. భూములను గుర్తించారు. గతంలో వాన్‌పిక్‌లో కేటాయించిన భూములు వివాదంలో ఉన్నందున ఇప్పుడు తాజాగా భూములను గుర్తించారు. వాటిని సేకరించాల్సి ఉంది. ఈ ప్రక్రియ కాగితాలపైనే సాగుతోంది. భూములు సేకరించి ఎయిర్‌పోర్టు అథారిటీకి ఇస్తే తప్ప పనులు మొదలుకావు. ఈ దిశగా అధికారం వచ్చినప్పటి నుంచీ కూటమి నేతలు కసరత్తు చేస్తున్నారు. ఇటీవల కూడా ఉన్నతాధికారులు వచ్చి పరిశీలించారు. ఏదేమైనా విమానాశ్రయానికి అవసరమైన భూమి కేటాయించాల్సి ఉంది.

బుల్లెట్ రైలు కారిడార్‌లో 'ఒంగోలు'

(మొదటిపేజీ తరువాయి)

తీరిపోతాయి. చైనా, జపాన్‌లో గంటకు మూడు వందల కిలోమీటర్లకు పైగా వేగంతో నడిచే రైళ్లు వచ్చాయి. వాటిని సోషల్ మీడియా ద్వారా చూసినప్పుడు అలాంటి రైళ్లు ఇండియాలో ఎప్పుడు వస్తాయి? అనే ఆలోచన రైలు ప్రయాణికుల మదిలో కలుగుతోంది. ఇది సహజమే. ఎందుకంటే దూరప్రాంతాలకు వెళ్లాలంటే మనదేశంలో 12 గంటల నుంచి 24 గంటలకు పైగా పడుతోంది. కొన్ని రైళ్లు ఒక పగలూ, రెండు రాత్రులూ ప్రయాణించినా గమ్యస్థానం చేరడం గగనం. అయితే ప్రస్తుతం మన పక్కనే ఉన్న చైనా, జపాన్ దేశాల్లో బుల్లెట్ రైళ్లు గంటకు మూడు నుంచీ నాలుగు వందల కిలోమీటర్ల దూరం ప్రస్తుతం ప్రయాణిస్తున్నాయి.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

నాగులుప్పలపాడు : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జనసేన నాయకులు తెలిపారు. మండల పరిధిలోని ఉప్పుగుండూరులో శుక్రవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి పెంట్యాల కోటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ పెంటాల శ్రీనివాసరావు, కొత్ర అనీల్, కృష్ణ, పవన్ సాయి, మల్లెపూల గోపి, మాదాసు సుభాష్, సాయి, వినయ్, ప్రవీణ్, అశోక్, రవికుమార్, వంశీ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి - పొన్నలూరు

విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్. రవిబాబు ఆధ్వర్యంలో పొన్నలూరులోని ఎరువుల దుకాణాలను శుక్రవారం తనిఖీ చేశారు. తొలుత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ట్రేడర్స్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, అక్రమకాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. ఓ ఫారం లేని రూ. రూ.55,000 విలువైన ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేశారు. అనం తరం వేణు గోపాల్ ఫెర్టిలైజర్స్‌ను తనిఖీ చేశారు. స్టాక్‌ను ఈ పాస్ బుక్ లో నమోదు చేయక పోవ డంతో రూ.2,27,100 ఎరు వుల అమ్మకాన్ని తా త్కా లి కం గా నిలుపుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి. రాము, తహశీల్దారు వివిఎస్.పాల్, కాని స్టేబుల్ కృష్ణ తదిత రులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.ఎస్.నెంబర్:260/2024

చీతిరాల వెంకటేశ్వర్లు ...వాది

వర్సెస్

నల్లూరి శ్రీనివాసులు ... ప్రతివాది

To,

నల్లూరి శ్రీనివాసులు,
తండ్రి రమణయ్య, కాకర్లపల్లి గ్రామం,
కొనకనమిట్ల మండలం ప్రకాశం జిల్లా.

నోటీసు

మీరు వాది వద్ద 01-08-2014వ తేదీన రూ.90,000లు అప్పు తీసుకొని బాకీఅయ్యి వాదిపేర ప్రాంసరీ నోటు రాయించి ఇచ్చి ఉండి బాకీ చెల్లించనందున సదరు బాకీ వసూలు నిమిత్తం వాది మీపై దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపించినను మీకు చేరనందున పై దావాను తే:02-09-2025నకు వాయిదా వేసి ఉన్నారు. కావున పైదావాలో మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల పైన తెలిపిన తేదీన ఉదయం గం. 10:30 ని.లకు మీరు స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గాని శ్రీకోర్టువారి ముందు హాజరై తెలుపుకొనవలెను. లేని యెడల శ్రీ కోర్టు వారు పై దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

పొదిలి
తేది:29-08-2025
వాయిదా తేది:02-09-2025 ఇట్లు

ఉడుముల లక్ష్మీ రెడ్డి, B.A. B.L.
వాది తరపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్:9440202059

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.A.43/2024
in
E.P.24/2019
in
O.S.71/2017

కొల్లి శైలకుమారి .. క్లెయిమ్ పిటిషనర్

మరియు

1.నల్లబోతుల రామ మూర్తి (డి.హెచ్ఆర్)
2.వడ్లమాని నారాయణమ్మ (జె.డిఆర్)

.. రెస్పాండెంట్స్

టు,

జె.డిఆర్/ 2వ రెస్పాండెంట్

వడ్లమాని నారాయణమ్మ భర్త వెంకటేశ్వర్లు,
నివాసం డోర్ నెం.8-59, గాంధీ వీధి,
కంభం గ్రామం మరియు మండలం,
ప్రకాశం జిల్లా.

క్లెయిమ్ పిటిషనర్ మీ పైన క్లెయిమ్ పిటిషన్ దాఖలు చేసి ఉన్నందున ఆ పిటిషన్లో మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీకు చేరనందున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు తేది:12-09-2025కి వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని, లేదా లాయరు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరై పై క్లెయిమ్ పిటీషన్లో మీ అభ్యంతరములు తెలుపుకొన వలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించ బడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 12-09-2025

ఇట్లు
శ్రీమతి E. శారద,
శ్రీ M. ప్రభాకర్ రెడ్డి, న్యాయవాదులు,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 9948822599

CHANGE OF NAME

I, **Jasmine Shibayathunnisa.A,** W/o Pamidi Siva Ramakrishna Prasad, residing at H. No. 2-5. Rachapudi Village, Korisapadu Mandal, Bapatla District, Andhra Pradesh, have changed my name to **PAMIDI JAHNAVI** for all purposes as per affidavit dated 25-08-2025.

నోటీసు

U/s 19 (2) Poi Act

మహారాజశ్రీ కందుకూరు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

I.P.No. 15/2024

ఏలూరి @ ఎండ్లూరి జయమ్మ - వాది

వర్సెస్

దాసరి వెంకటేశ్వర్లు
మరికొందరు - ప్రతివాదులు

టు,

(ఆర్5) యర్ర పద్మావతి, భర్త యర్ర మురళి,
డోర్ నెం.5-56, కలికివాయి బిట్రగుంట గ్రామం,
జరుగుమల్లి మండలం, ప్రకాశం జిల్లా.

పై దావాలో ఏలూరి @ ఎండ్లూరి జయమ్మ, దాసరి వెంకటేశ్వర్లు మరికొందరు (ఆర్5) యర్ర పద్మావతితో కలిపి మీ అందరిపై క్రెడిటార్ ఐ.పి. దాఖలు చేసియున్నారు. అయితే మీకు సదరు ఎండ్లూరి జయమ్మ గారు కోర్టు ద్వారా ఎన్ని పర్యాయాలు నోటీసు పంపిన తీసుకొనక జాప్యం చేయుచున్నారు. అని శ్రీయుత కోర్టు వారు పత్రిక ముఖముగా ఈ నోటీసును తెలుపమన్నారు. **తే10-09-2025ది** నాడు మీరు వ్యక్తిగతంగా గానీ లేక వకీలు ద్వారా గానీ **ఉదయం 10.30 గంటలకు** శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరు కావలెనుఅని తెలుపబడింది. అలా రాని పక్షాన మీ పరోక్షమున శ్రీయుత కోర్టు వారు తీర్మానించెదరని తెలుసుకోగలరు.

కోర్టువారి అనుమతితో..

ఇట్లు
సిహెచ్. నాగేంద్ర శర్మ,
ఎం.ఎ., ఎం.బి.ఎ., ఎల్ఎల్.ఎం., ఎం.ఎస్‌సి.,
హైకోర్టు అడ్వకేట్, కందుకూరు.

'ఉల్లాస్- అక్షరాంధ్ర'

ప్రజాశక్తి-కొత్తపట్నం : స్థానిక మహిళా సమైక్య మండల కార్యాలయంలో ఎపిఎం కె విజయలక్ష్మి అధ్యక్షతన ఉల్లాస్ అక్షరాంధ్ర నిర్వహించారు. ఈ సందర్భంగా విఒఎలు, వాలంటీర్లకు ,ఫీల్డ్ అసిస్టెంట్ల శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య డివిజనల్ సూపర్ వైజర్ పోతురాజు ఎపిఒ నాగరాజు ,వెలుగు సిబ్బంది, సిసిలు, విఎఒలు, ,వాలంటీర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పిటీషన్ నోటీసు

మహారాజశ్రీ మూడవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, ఒంగోలు

I.A.No. 235/2025
in
O.S.No. 159/2011

Between:

1) పిట్టు నాగభూషణం (Died)
2) పిట్టు గంగమ్మ వగైరాలు ...పిటీషనర్స్

మరియు

1) జాగర్లమూడి జగదీష్ క్రిష్ణ ప్రసాద్ (Died)
2) మద్దిబోయిన వనజ వగైరాలు ...రెస్పాండెంట్స్

To.

R7. జాగర్లమూడి వసంత కుమారి, భర్త (లేటు) జాగర్లమూడి జగదీష్ క్రిష్ణ ప్రసాద్, వయస్సు 63 సం॥లు, హిందూ, వ్యాపారం, కారంచేడు గ్రామం, కారంచేడు మండలం, బాపట్ల జిల్లా.

పై నెంబరు పిటీషన్‌లో నీకు పై కోర్టు వారి ద్వారా ఎన్నిమార్లు నోటీసు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచుండుట చేత శ్రీ కోర్టు వారు పేపర్ పబ్లికేషన్ ద్వారా పిటీషన్ నోటీసులు జారీ చేయించులాగు ఉత్తర్వులు జారీ చేసి తేది: 11.09. 2025 నాటికి వాయిదా దయచేసినారు. కావున మీరు తేది: 11.09.2025న ఉదయం 10.30 ని॥లకు స్వయముగా గాని, లేదా వకీలు ద్వారా గాని పైకోర్టు యందు హాజరయి మీఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల మీ పరోక్షము నందు తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయ డమైనది.

// శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది: 11.09.2025
స్థలం : ఒంగోలు ఇట్లు
తేది : 28-08-2025 **టి.శ్రీలక్ష్మమ్మ**
న్యాయవాది, ఒంగోలు
సెల్ నెం: **9490112558**

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No :25/ 2025

ది మేనేజర్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ ... వాది

వర్సెస్

1.తిరగాబత్తిన అలెగ్జాండర్,
2 కోలా సాయిబాబు ...ప్రతివాదులు

To

1.తిరగాబత్తిన అలెగ్జాండర్,
తండ్రి చిన్న కొండయ్య,
2.కోలా సాయిబాబు, తండ్రి చంద్రయ్య.
1,2 వారలు మూగచింతల గ్రామం, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.

జనరల్ నోటీసు

మీలో ఒకటవ ప్రతివాది బ్యాంకులో రుణం తీసుకొని ఉండగా రెండవ ప్రతివాది షురిటీగా ఉండి మీరు ఇరువురు రుణము చెల్లించనందున రుణము వసూలు నిమిత్తం వాది మీపై దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపించినను మీకు చేరనందున పై దావాను తే:02-09-2025దినకు వాయిదా వేసి ఉన్నారు. కావున పై దావా లో మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల పైన తెలిపిన తేదీన ఉదయం గం.10:30 ని.లకు మీరు స్వయంగా గాని, లేదా లాయర్ గారి ద్వారా గాని శ్రీ కోర్టువారి ముందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల శ్రీ కోర్టు వారు పై దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడ మైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

పొదిలి
తేది:29-08-2025
వాయిదా తేది:02-09-2025 ఇట్లు

ఉడుముల లక్ష్మీ రెడ్డి, B.A. B.L.
వాది తరపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్:9440202059

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం,
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. మెస్సర్స్ రాజ్యలక్ష్మి కాటన్ ట్రేడర్స్, ప్రొప్రయిటర్ శ్రీమతి ఉప్పు రాజ్యలక్ష్మి, ఫ్లాట్ నెం. 14, రామమూర్తి అపార్ట్‌మెంట్స్, 7వ లైన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు-522005. **2. శ్రీ ఉప్పు సత్యనారాయణ,** తండ్రి: లక్ష్మయ్య, ఫ్లాట్ నెం. 104, పంచవటి అపార్ట్‌మెంట్స్, సంగడిగుంట, గుంటూరు. **3. శ్రీ ఉప్పు శంకర్ రావు,** తండ్రి: ఉప్పు లక్ష్మయ్య, ఫ్లాట్ నెం. 14, రామమూర్తి అపార్ట్‌మెంట్స్, బృందావన్ గార్డెన్స్, 7వ లైన్, పట్టాభిపురం, గుంటూరు-522005. **4. శ్రీమతి రాయిన విజయలక్ష్మి,** భర్త: లేట్ ఆర్. కోటేశ్వర రావు, బ్యాంక్ కాలనీ, కొత్తపేట, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా. **5. శ్రీ కోలా ఆది నారాయణ,** తండ్రి: బల రామయ్య, పందిళ్ళపల్లి గ్రామం, వేటపాలెం మండలం, ప్రకాశం జిల్లా.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి మెస్సర్స్ రాజ్యలక్ష్మి కాటన్ ట్రేడర్స్ కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.14-05-2019** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 05-09-2019** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఈ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఈ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 14-05-2019** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:

ఆస్తి-2: గుంటూరులోని కొత్త కాలనీ సమీపంలోని అంకిరెడ్డిపాలెం గ్రామం, డి.నెం. 228, రీ సర్వే నెం. 228/ఈ లో ఉన్న కొలతలు 0.28 1/2 సెంట్లు లేదా 1379.40 చదరపు గజాల ఖాళీ నివాస భూమి శ్రీమతి రాయిన విజయ లక్ష్మి, భర్త: కోటేశ్వర రావు, మరియు శ్రీ కోలా ఆదినారాయణ, తండ్రి: బలరామయ్య గార్ల పేరున కలదు. **హద్దులు: తూర్పు:** శ్రీ గోరంట్ల నాగేశ్వర రావు గారికి చెందిన ఆస్తి - 173 లింకులు, **దక్షిణం:** శ్రీ గాజుల నారాయణ గారి ఆస్తి - 165 లింకులు, **పడమర:** 50 లింకుల ఉమ్మడి రోడ్డు - 173 లింకులు, **ఉత్తరం:** ఉప్పు సత్యనారాయణ మరియు ఇతరులకు చెందిన భూమి - 165 లింకులు. రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 597/2005, తేదీ: 03.02.2005 ప్రకారం ఈ వివరాలు ఇవ్వబడ్డాయి.

తేది: 06.08.2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ప్రజాశక్తి
3
శనివారం 30 ఆగస్టు 2025

ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

కలెక్టర్ వెంకట మురళి

సూర్య లంక బీచ్‌ని పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె. వెంటనే మురళి అధికారులకు సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పర్యాటక దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 27వ తేదీన ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా బాపట్ల లోని సూర్యలంక బీచ్‌లో సెప్టెంబర్ 26,27,28 తేదీలలో బీచ్ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రపంచ నలుమూలల నుంచి పర్యాటకులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఎక్కువ సంఖ్యలో తెలుగు రాష్ట్ర ప్రజలు ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు వస్తారని అన్నారు. ఈ మూడు రోజులు పాటు జరిగే కార్యక్రమాల్లో తెలుగుదనం ఉట్టిపడేలా కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతిరోజూ వివిధ రకాల కార్యక్రమాలు ఉండే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి రాత్రి 9:30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలలో బీచ్ క్రీడలు, పర్యాటక, సాంస్కృతిక, వినోద అంశాలను జోడించి జిల్లా ప్రత్యేకతను చాటేలా ఉండాలని ఆయన సూచించారు. మూడు రోజుల పాటు సాంస్కృతిక ప్రదర్శనలు, బీచ్ క్రీడలు, సంగీత నత్య వినోదం, ఫుడ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాలు సందర్శకులను అలరించే విధంగా ఉండాలన్నారు. సంగీతం, నృత్యం, వినోదం వంటి కార్యక్రమాలను తెలుగు సినీ ప్రముఖులచే ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా ఎక్కువమంది ఈ కార్యక్రమాలకు హాజరయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఫుడ్ స్టాల్స్ లో భోజన ప్రియులను ఆకట్టుకునే విధంగా వివిధ రకాలైన తెలుగు సాంప్రదాయ వంటకాలను ఏర్పాటు చేయాలన్నారు. సందర్శకుల కోసం చేనేత, జీడిపప్పు ప్రాసెసింగ్, మత్స్యకార పనులను తెలియజేసే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా రామాపురం బీచ్‌లో కూడా మూడు రోజు పాటు సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.

27న సూర్యలంక బీచ్‌కు సీఎం

ప్రపంచ పర్యాటక దినోత్సవంలో భాగంగా సెప్టెంబర్ 27వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు సూర్యలంక బీచ్‌కు వస్తున్నట్లుగా జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. ఈ కార్యక్రమాలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేయాలని ఆయన పోలీస్ యంత్రాంగానికి పలు సూచనలు చేశారు. సూర్యలంక బీచ్ ని పర్యాటక కేంద్రంగా అభివద్ధి చేయుటకు గాను పలు కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేస్తారని ఆయన తెలిపారు.సూర్యలంక బీచ్‌లో పర్యాటక దినోత్సవ వేడుకల ఏర్పాట్లకు, వాహనాల పార్కింగ్ స్థలాలను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సంయుక్త కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్, రాష్ట్ర పర్యాటక శాఖ డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు, పర్యాటక శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు లక్ష్మీ ప్రసన్న, బాపట్ల పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి, డిఆర్‌డిఎ పిడి శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియ,మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్

గుప్తనిధుల తవ్వకాల కేసులో నిందితులు అరెస్ట్

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

గుప్త నిధుల కోసం తవ్వకాలు కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ కనిగిరిలోని హనుమంతునిపాడు స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. మండలంలోని నందనవనం పంచాయతీలో మల్లప్పడి సెల అడవిలో ఉన్న రంగనాయక స్వామి ఆలయంలో గత కొద్దిరోజుల క్రితం గుప్త నిధులు కోసం తవ్వకాలు చేస్తుండటంపై గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. పోలీసులు అదే రోజు ఇద్దరిని అరెస్టు చేయగా మిగిలిన నిందితులు పారిపోయారు. శుక్రవారం మిగిలిన నిందితులు గిద్ద ఏడుకొండలు, కండే మధుబాబు, సుంకిశాల రేగన్, పాలపర్తి రాజు, షేక్ పాచావలి, వేముల ఏడుకొండలును అరెస్టు చేశారు. డి.ఎస్.పి సాయి ఈశ్వర యశ్వంత్ పర్యవేక్షణలో కనిగిరి సీఐ ఖాజావలి ఆధ్వర్యంలో హనుమంతునిపాడు ఎస్సై కే మాధవరావు సిబ్బందితో కలిసి పారిపోయిన నిందితులను అరెస్టు చేసి శుక్రవారం కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు. అయితే వీరిలో ప్రధాన ముద్దాయిలు కాసుల పెద్ద గురవయ్య, కారు మంచి ఖాజావలి, పగడాల చిన్న రాయుడులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వీలైనంత త్వరలో వారిని కూడా పట్టుకొని చట్టపరంగా చర్యలు చేపడతామని డీఎస్పీ సాయి ఈశ్వర యశ్వంత్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెడు వ్యసనాలకు, దురాశలకు లోనై ఇటువంటి కార్యక్రమాలు చేపట్టిన ఎంతటి వారికైనా క్రమశిక్షణ చర్యలు తప్పవని అన్నారు. చాకచక్యంగా నిందితులను పట్టుకున్న ఎస్ఐ కె.మాధవరావును, సిబ్బందిని డి.ఎస్.పి సాయి ఈశ్వర యశ్వంత్ అభినందించారు.

ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న డీఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

స్కాన్ సెంటర్లను తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలులోని ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఒంగోలు నగరంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులు, స్కాన్ సెంటర్లను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో మొత్తం తొమిది టైమ్స్ ద్వారా ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు ఆంధ్రప్రదేశ్ అల్లోపతి క్లినికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్, 2002లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి తప్పనిసరిగా పొల్యూషన్, ఫైర్, బయో మెడికల్ వేస్టేజీ అనుమతి పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఆసుపత్రులు అందిస్తున్న సేవలు వాటికి వారు వసూలు చేసే ధరల పట్టికల బోర్డులను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో డాక్టర్ శ్రవణ్ కుమార్, మాస్ మీడియా అధికారి డి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎరువు దుకాణంలో తనిఖీ

ప్రజాశక్తి-తాళ్ళూరు : మండలంలోని శ్రీకృష్ణ ఎంటర్‌ప్రైజస్ దుకాణంలో మండల వ్యవసాయశాఖ అధికారి బి.ప్రసాదరావు తనిఖీ చేశారు. అన్ని రకరాల ఎరువులను, స్టాక్ రిజిష్టర్, నిల్వలు, బస్తా తూకం సరిగ్గా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఎరువుల అమ్మకాలను పరిశీలించి ధరల వివరాలను, నిల్వలను తుకాలను పరిశీలించి రైతుకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బివి.రమణారావు, ఎఎస్ఐ జి.మోహనరావు, దుకాణాదారులు పాల్గొన్నారు.

పాఠశాలల విలీనంతో పేదలు చదువుకు దూరం

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యా పరిరక్షణ సైకిల్ యాత్ర

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

పాఠశాలల విలీనంతో పేద పిల్లలు చదువుకు దూరం అవుతారని, తక్షణమే పాఠశాలల విలీనాలను ఆపాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యా పరిరక్షణ సైకిల్ యాత్ర కంభం నుంచి ప్రారంభం కాగా శుక్రవారం హనుమంతునిపాడుకు చేరుకుంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హనుమంతునిపాడు మండలంలో మొత్తం 15 పాఠశాలలు విలీనం చేయగా 12 పాఠశాలలు ఎవరి అభిప్రాయాలు తీసుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా విలీనం చేశారన్నారు. వైపు తల్లికి వందనం ఇస్తున్నాం, విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తున్నాం అని చెబుతూనే మరోవైపు పాఠశాలలు మూసివేస్తున్నారని విమర్శించారు. అనంతరం కనిగిరికి యాత్ర చేరుకోగా స్థానిక నాయకులు స్వాగతం పలికి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. సంక్షేమ హాస్టల్‌ను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ యాత్రలో బృందం నాయకులు వినోద్, బి.వీరాస్వామి, విజయ్, పాండురంగారావు, ఆనంద్, అరుణ్, అశోక్ నాయకులు నరేంద్ర, సురేష్, న్యామత్, నరేష్, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన బార్ల దరఖాస్తు స్వీకరణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలోని 26 బార్లకు దరఖాస్తు స్వీకరణ శుక్రవారంతో ముగిసింది. కేవలం 78 దరఖాస్తులు మాత్రమే దాఖలు అయ్యాయి. దీంతో 17 బార్లకు శనివారం ఒంగోలు పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధ్యక్షతన జరిగే లాటరీ విధానంలో బార్లను కేటాయించనున్నారు. జిల్లాలో ఓపెన్ కేటగిరిలో 23 బార్లు, గీత కులాలకు ఒంగోలు నగర పాలక సంస్థలో 1, మార్కాపురంలో 2 బార్లు కేటాయించారు. ఒంగోలు నగర పాలక సంస్థ పరిధిలో 16, మార్కాపురంలో ఐదు బార్లు, చీమకుర్తి, పొదిలి, దర్శి, కనిగిరి, గిద్దలూరు మున్సిపాలిటీలలో ఒక్కో బార్ కేటాయించారు. ఒంగోలు నగర పాలక సంస్థ, మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో బార్లకు లైసెన్స్ ఫీజు రూ.55 లక్షలు, మిగిలిన మున్సిపాలిటీల్లో బార్లకు రూ.35 లక్షలు స్లాబ్ రేట్లుగా నిర్ణయించారు. గజిట్ నోటిఫికేషన్ ప్రకటించిన నాటి నుంచి దరఖాస్తులు మందకొడిగానే మొదలయ్యాయి.

గడువు పొడిగించినా ఫలితం శూన్యం

బాపట్ల జిల్లా : జిల్లాలో కొత్త బార్ లైసెన్స్‌ల కోసం ధరఖాస్తు చేసుకునే వారే కరువయ్యారు. నూతన బార్ లైసెన్స్‌లు జారీ చేసేందుకు ఎక్సైజ్ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 26 తేదీని దరఖాస్తులకు తుది గడువుగా నిర్ధేశించారు. కానీ ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడంతో శుక్రవారం వరకు గడుపు పొడిగించారు. అయినా జిల్లాలో 17 బార్లకు గాను 2 బార్లకే దరఖాస్తులు వచ్చాయి. రెండు బార్లను గీత కులాలకు కేటాయించగా వాటికి ఒక్కొక్క దానికి నాలుగు చొప్పున 8 దరఖాస్తులు వచ్చాయి. జిల్లాలో 15 బార్లకు ఒక్క దరఖాస్తు కూడా రాలేదు.దీంతో గడువు పొడిగించిన ఫలితం శూన్యం అన్నట్లు అయింది.

రాష్ట్ర ప్రభుత్వం పాత బార్ పాలసీ రద్దు చేసి 2025-2028 సంవత్సరానికిగాను నూతన బార్ పాలసీని విడుదల చేసింది. నూతన బార్ పాలసీలో బాపట్ల జిల్లాలోని బాపట్ల మున్సిపాలిటీ పరిధిలో 5, చీరాల మున్సిపాలిటీ లో 7, రేపల్లె మున్సిపాలిటీలో 4, అద్దంకి నగర పంచాయతీలో 1 బార్ మొత్తంగా 17 బార్‌లు, గీత కులాలకు సంబంధించి బాపట్ల మున్సిపాలిటీలో 1, రేపల్లె మున్సిపాలిటీలో 1 కలపి జిల్లాలో మొత్తం 19 బార్‌లకు కొత్త లైసెన్స్‌ల కోసం ధరఖాస్తు లు పిలిచారు. ఈ బార్‌ల కేటాయింపు పాత పద్ధతిలోని వేలం ద్వారా కాకుండా లాటరీ పద్ధతి చీటీల ద్వారా జరుపుతారు. ఈ లాటరీలో పాల్గొనే వారు రూ.5 లక్షల దరఖాస్తు ఫీజు, రూ.10 వేల ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలి.ఈ లెక్కన జిల్లాలో జనరల్ కేటగిరిలో ఉన్న 17 బార్లకుగాను కనీసం 68 దరఖాస్తులు రావాలి. కానీ అద్దంకి నగర పంచాయతీలో ఉన్న ఒకే ఒక్క బార్‌కు 7 దరఖాస్తులు వచ్చాయి. చీరాల పట్టణంలో ఒక బార్‌కు 4 దరఖాస్తులు వచ్చాయి. గీత కులాలకు సంబంధించి బాపట్ల మున్సిపాలిటీలో 1, రేపల్లె మున్సిపాలిటీలో 1 బార్ కేటాయించగా వాటికి నాలుగు చొప్పున 8 దరఖాస్తులు వచ్చాయి. జిల్లాలో 15 బార్లకు అసలు దరఖాస్తులు రాకపోవడంతో తిరిగి నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంది. దరఖాస్తులు వచ్చిన నాలుగు బార్లకు శనివారం లాటరీ పద్ధతిలో బార్ లు కేటాయిస్తామని జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారి బి.వెంకటేశ్వర్లు తెలిపారు.

విద్యుత్ వైరు చోరీ

ప్రజాశక్తి-దర్శి

దర్శి మండలంలోని చందలూరు రెవెన్యూ పరిధిలో స్మాల్ ఇండస్ట్రీస్ పార్కుల 19 విద్యుత్ స్తంభాలకు చెందిన ఏడు కిలోమీటర్ల పొడవైన విద్యుత్ వైరు గురువారం రాత్రి గుర్తుతెలియని దొంగలు కత్తిరించారు. విద్యుత్ అధికారి వేణుగోపాల్ ఫిర్యాదు మేరకు ఎస్సై ఎం.మురళి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సుమారుగా దీని విలువ రూ.4.5 లక్షలు ఉంటుందని ఏఈ వేణుగోపాల్ తెలిపారు.

పశువుల బీడు ఆక్రమణ అడ్డగింత

ప్రజాశక్తి-వెలిగండ్ల

వెలిగండ్ల మండలంలోని కంకణంపాడు పంచాయతీ పరిధిలోని పాపిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన104/2 సర్వే నంబర్‌లోని 30 ఎకరాల పశువుల బీడును జెసిబిలతో చదును చేసి ఆక్రమించడానికి ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఆక్రమణను అడ్డుకున్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ వాసుకు అర్జీ ఇచ్చారు. 50 ఏళ్లుగా గ్రామస్తులు పశువులను మేత కోసం వాడుకుంటున్నామని ఆక్రమణలు ఆపి న్యాయం చేయాలని కోరారు. విషయాన్ని పరిశీలించి తగు న్యాయం చేస్తానని తహశీల్దార్ వాసు గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

సెలవుపై వెళ్ళిన డిపిఒ వెంకట నాయుడు

- ఇన్‌చార్జి డిపిఒగా ఎం.వెంకటేశ్వర్లు నియామకం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లా పంచాయతీ అధికారి గొట్టిపాటి వెంకటనాయుడు 15 రోజులు సెలవుపై వెళ్ళారు. ఇన్‌చార్జి డిపిఒగా బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వెంకటేశ్వర్లును నియమిస్తూ కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. డిపిఒ వెంకట నాయుడు ఆరోగ్య కారణాల రీత్యా ఈనెల 26 నుంచి సెప్టెంబర్ 9వ తేదీ వరకు 15 రోజుల పాటు సెలవు పెట్టారు. ఆయన స్థానంలో ఇన్‌చార్జి డిపిఒగా ఎం.వెంకటేశ్వర్లును కలెక్టర్ నియమించారు.

దళిత, గిరిజనుల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

మాట్లాడుతున్న అల్లడి దేవకుమార్

ప్రజాశక్తి - బాపట్ల

సబ్ ప్లాన్ నిధుల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన దళిత, గిరిజనుల అభివృద్ధికి వినియోగించాలని దళిత, గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ అన్నారు. పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల వినియోగం, గిరిజనుల అభివృద్ధికి రూపొందించిన ప్రత్యేక చట్టాలపై అవగాహన కల్పించారు. బడ్జెట్ వాచ్ జిల్లా కన్వీనర్ వి భగవాన్ దాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అత్యాచారాల నిరోధక, సబ్ ప్లాన్ చట్టాలు సమర్ధవంతంగా అమలు జరిగే విధంగా పర్యవేక్షించాలని అన్నారు. దళిత, గిరిజన ప్రజలను చైతన్యం చేసి ప్రభుత్వం కేటాయించిన నిధులు నూరు శాతం వినియోగం జరిగే విధంగా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలని కోరారు. ఈకెవైసి, ఈక్రాప్ నమోదు, సిసిఆర్సి లేకపోవడంతో దళిత రైతులు అన్నదాత సుఖీభవ పథకాలు వినియోగించుకోలేక పోతున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఎస్ఓపిని క్షుణ్ణంగా అర్ధం చేసుకొని పనిచేయాలని అన్నారు. దళిత నాయకులు యాతం మోజేష్ రాజు మాట్లాడుతూ సిటిజన్ ఆడిట్ నివేదిక ప్రకారం షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అత్యాచారాల నివారణ చట్టం-1989లో వచ్చిందని 2023లో నమోదైన అత్యాచారాలు మొత్తం సంఖ్యలో తగ్గదల చూపించినప్పటికీ ఇది ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయన్నారు. చట్టంలోని నిబంధనలు సక్రమంగా అమలు కాకపోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాది దగ్గుమల్ల కిరణ్ కుమార్, డిబిఆర్సి మహిళా రాష్ట్ర కో ఆర్డినేటర్ హేమలత, ఏరియా కో ఆర్డినేటర్ శ్రీలత, ప్రజా సంఘాల నాయకులు దేవరకొండ రాము, గుదే రాజారావు, కంచర్ల చిట్టిబాబు, కొలా శరత్, కాగిత కోటేశ్వరరావు, నరసింహులు, పి ప్రసాద్, టి శంకర ప్రసాద్, ఎం ప్రభాకరరావు, కిషోర్ పాల్గొన్నారు.

జెవివి మహాసభల పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

జెవివి మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - చీరాల

జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభలు సెప్టెంబర్ 13, 14 తేదీల్లో విజయనగరంలో జరగనున్న నేపథ్యంలో మహా సభల పోస్టర్‌ను స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. జెవివి సభల గురించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం, మూఢనమ్మకాల నిర్మూలన వంటి అంశాలపై మహాసభల్లో చర్చలు జరుగుతాయని అన్నారు. కార్యక్రమంలో జెవివి రాష్ట్ర కార్యదర్శి కుర్ర రామారావు, యుటిఎఫ్ నాయకులు జి సూరిబాబు, బి బిక్షాలు బాబు, పాలేటి సురేష్, కె శ్రీను, అంకిరెడ్డి శీను, బి పిచ్చయ్య, జెవివి గుమ్మ శీను, మాల్యాద్రి, జెవివి హేమంత్ పాల్గొన్నారు.



యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ధనలక్ష్మి, వెంకటేశ్వరమ్మ

ఆశా కార్యకర్తల సంఘం కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - బాపట్ల

ఆశ కార్యకర్తల యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా డి ధనలక్ష్మి, ఎం వెంకటేశ్వరమ్మ ఎన్నికయ్యారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో ఆశా కార్యకర్తల నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. 20 మంది సభ్యులతో సిఐటియు జిల్లా కార్యదర్శి సీహెచ్ మజుందార్, అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ ఆధ్వర్యంలో నూతన జిల్లా కమిటీ ఎన్నుకున్నారు. కోశాధికారి కృష్ణవేణి, ఉపాధ్యక్షులు వి వెంకటేశ్వరమ్మ, దుర్గ, బి ఝాన్సీలక్ష్మి, సహాయ కార్యదర్శులు శీలమ్మ, వాణి, లక్ష్మీ, రాజకుమారి, స్వాతి ఎన్నిక అయ్యారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీష్ బాబు

ఐఇఐ విద్యార్థి విభాగం ప్రారంభం

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఇంజనీరింగ్ కాలేజీలో ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ స్టూడెంట్ చాప్టర్ ప్రారంభించినట్లు కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కె జగదీష్ బాబు మాట్లాడుతూ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఎపి విభాగం చైర్మన్ డాక్టర్ దేవకుమార్ విద్యార్థి విభాగాన్ని ప్రారంభించి అభినందనలు తెలిపారని అన్నారు. దీనివల్ల విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం పెంచుకునేందుకు దోహదపడుతుందని అన్నారు. అనంతరం డాక్టర్ దేవ్ కుమార్ మాట్లాడుతూ ఐఈఐ విద్యార్థి విభాగం ద్వారా ఇంజనీరింగ్ విద్యార్థులకు పరిశోధన, వర్క్ షాప్స్, సాంకేతిక పోటీలు, పరిశ్రమలతో అనుసంధానం వంటి అనేక అవకాశాలు విద్యార్థులకు లభిస్తాయన్నారు. ఈ చాప్టర్లో సభ్యత్వం గల విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఇంజనీర్లుగా ఎదగడానికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ టి కిరణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత, సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవడానికి అద్భుతమైన వేదిక అవుతుందని తెలిపారు. డాక్టర్ డి జ్యోతి స్వరూప్ సమన్వయకర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ సిఎస్ రావు పాల్గొన్నారు.

విద్యుత్ భారాలకు నిరసనగా ఉద్యమం

విద్యుత్ ఉద్యమ అమరులకు రేపల్లెలో నివాళి దృశ్యం

ప్రజాశక్తి - రేపల్లె

విద్యుత్తు ఉద్యమంలో హైదరాబాద్ బషీర్‌బాగ్ పోలీసు కాల్పుల్లో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలాస్వామి స్పూర్తితో విద్యుత్ భారాలపై మరో ఉద్యమం కొనసాగిస్తాం వామపక్ష పార్టీల నేతలు పేర్కొన్నారు. స్థానిక తాలూకా సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం ముందు సిపిఎం, సిపిఐ (ఎంఎల్), సిపిఐ ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యమ అమరుల చిత్రపటానికి పూల మాలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడారు. విద్యుత్ సంస్కరణలు ఉపసరించాలని కోరారు. సిపిఐ (ఎంఎల్) నాయకులు ఎం శోభారాణి, సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్ల పగలగొట్టండని పిలుపు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అవే స్మార్ట్ మీటర్లను కొనసాగించడం, విద్యుత్ చార్జీలు పెంచడం ప్రజలను మోసం చేయటమేనని అన్నారు. స్మార్టు మీటర్ల ఏర్పాటు విరమించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నేతలు వై కిషోర్, కె ఆశీర్వాదం, కె రమేష్, సిపిఐ ఎంఎల్ నాయకులు ఎం ఈశ్వరరావు, సుబ్బారావు, డివైఎఫ్ఐ అధ్యక్షులు సిహెచ్ ప్రకాష్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులు ఆపాలని మహిళల రాస్తారోకో

రాస్తారోకో చేస్తున్న అగ్రహారం మహిళలు

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని తిమ్మరాజుపాలెం, అగ్రహారం వద్ద ఆర్టీసీ బస్సులు ఆపాలని స్థానిక బొమ్మల సెంటర్లో రాస్తారోకో చేశారు. తిమ్మరాజుపాలెం వద్ద నూతనంగా వేసిన హైవే ఊరికి బయట గుండా వెళుతుందని, ఆర్టీసీ బస్సులు పాత రూట్ గుండా వెళుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. గ్రామం నుండి అగ్రహారం వెళ్ళే దారి బైపాస్ రోడ్డు వేసే టిప్పర్ల వల్ల ధ్వంసమైపోయింది. 700 మంది జనాభా కలిగిన అగ్రహారం ప్రజలు బస్సులు ఎక్కాలంటే రద్దీగా ఉండే హైవే రోడ్డు దాటి బస్టాండుకు రావాల్సి ఉందని, సౌకర్యం లేనందున తీవ్ర ఇబ్బంది జరుగుతుందని తెలిపారు. అన్ని బస్సులు అగ్రహారం వరకు వచ్చి అక్కడి నుండి గ్రామంలోకి వెళ్లాలని కోరారు. ప్రజలు ఈపాటికే ఆర్టీసీ అధికారులకు, కలెక్టర్‌కు వినతి పత్రాలు ఇచ్చినా ప్రయోజనం లేనందున రాస్తారోకో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిపిఎం జిల్లా నాయకులు పి కొండయ్య మద్దతు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యే పూనుకొని ఆర్టీసీ అధికారులతో మాట్లాడి అగ్రహారం ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్ కిషోర్, సిపిఎం నాయకులు డేవిడ్ పాల్గొన్నారు.

ఎజిపి రామకోటయ్యను సన్మానిస్తున్న దృశ్యం

ఎజిపి రామకోటయ్యకు ఘన సన్మానం

ప్రజాశక్తి - సంతమాగులూరు

అద్దంకి కోర్టులో ఎజిపిగా నియమితులైన సీనియర్ న్యాయవాది బత్తుల రామకోటయ్యను ఆయన నివాసంలో మండలంలోని ఫత్తేపురం మాజీ సర్పంచి గుమ్మా హరికృష్ణ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన కూటమి నేతలు ఐనాల శ్రీనివాసరావు, జమ్ముల రాంబాబు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

అర్జీలు స్వీకరిస్తున్న మద్దలూరి మహేంద్ర నాథ్

ప్రజా దర్బార్‌లో వినతుల స్వీకరణ

ప్రజాశక్తి - చీరాల

ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని తెలుగుదేశం అధికార ప్రతినిధి మద్దలూరి మహేంద్రనాథ్ అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో 90 అర్జీలు వచ్చాయని తెలిపారు. వాటిలో 65 ఇళ్ల స్థలాల కోసం, 20 పెన్షన్ కోసం, 5 ఇతర సమస్యలపై అందాయని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, ఎఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్, కారంపూడి పద్మిని, నాగలక్ష్మి, గాయత్రి, సయ్యద్ బాబు పాల్గొన్నారు.

విద్వాన్ జ్యోతి చంద్రమౌళికి పురస్కారం అందజేస్తున్న దృశ్యం

చంద్రమౌళికి తెలుగు పురస్కారం

ప్రజాశక్తి - అద్దంకి

వ్యావహారిక భాష కోసం పోరాడి విజయం సాధించిన గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం నిర్వహించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు అద్దంకి రాజా అన్నారు. సాహిత్యం, జానపద, చారిత్రక, శాసన పరిశోధనలో అత్యుత్తమ కృషి చేసిన విద్వాన్ జ్యోతి చంద్రమౌళికి ఈ తెలుగు కీర్తి పురస్కారం ఇవ్వడం తమకెంతో గర్వకారణంగా ఉందని తెలిపారు. హైదరాబాద్ లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వ విద్యాలయం (పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాల యం)లో జరిగిన కార్యక్రమంలో హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి, కంచర్ల గోపన్న (రామదాసు) 10వ తరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు, గిడుగు వెంకట రామమూర్తి ముని మనుమడు గిడుగు వెంకట కృష్ణారావు చేతుల మీదుగా చంద్రమౌళికి దుశ్శాలువా, ముత్యాల హారం, సర్టిఫికెట్, మెమెంటోతో ప్రేక్షకుల కరతాళ ధ్వనుల మధ్య ఘనంగా సత్కరించారు. వీరితో పాటు రెండు తెలుగు రాష్ట్రాల నుండి తెలుగు భాష కోసం కృషి చేసిన, చేస్తున్న మరికొంత మందికి పురస్కారం ప్రదానం చేశారు.

మాట్లాడుతున్న డాక్టర్ శ్రీహర్ష

సీజనల్ వ్యాధుల పట్ల సమీక్ష

ప్రజాశక్తి - యద్దనపూడి

స్థానిక పిహెచ్‌సి ఆవరణలో ఎఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బందితో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీహర్ష మాట్లాడుతూ ఎఎన్ఎంలు తమ పరిధిలోని అన్ని కుటుంబాలు, పుట్టిన బిడ్డలు, బాలింతల సమాచారం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. గ్రామాల్లో జ్వరాలపై సర్వే చేయాలని అన్నారు. జ్వర పీడితులకు క్రమం తప్పకుండా వైద్యం అందించాలని సూచించారు. రిపోర్టులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి పిహెచ్‌సిని ప్రధమ స్థానంలో ఉంచాలని కోరారు. సమావేశానికి సిబ్బంది పూర్తి సమాచారంతో రావాలని చెప్పారు. జ్వరం లక్షణాలు ఎవరికైనా ఉంటే వెంటనే పిహెచ్‌సిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎస్ నాగేశ్వరరావు, హెచ్‌వి సునంద, ఎఎన్ఎంలు సీతామాలక్ష్మి, షకీలా భాను, శివకుమారి, దుర్గ, సులోచన, సరిత, ఆదంబి పాల్గొన్నారు.

పరిశుభ్రతతో ఆరోగ్యం

ప్రజాశక్తి-మద్దిపాడు

పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత తో ఆరోగ్యంగా జీవించవచ్చుని మద్దిపాడు పిహెచ్‌సి వైద్యుడు డాక్టర్ అన్వేష్ కుమార్ తెలిపారు. మద్దిపాడులోని బీసీ, ఎస్‌సి హాస్టళ్లను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అనారోగ్య సమస్య వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. విద్యార్థులు ఇప్పటినుంచే పరిశుభ్రతపై అవగాహన కల్పించుకొని ఇంటికి వెళ్లినప్పుడు తల్లిదండ్రులకు కూడా చెప్పి వారిలో కూడా మార్పు తీసుకురావచ్చునని తెలిపారు. అనంతరం హాస్టల్ గదులను, వంట గదులను పరిశీలించారు. బీసీ హాస్టల్ లో 17 మందికి, ఎస్‌సి హాస్టల్లో 68 మందికి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం రాజేశ్వరి, హెల్త్ సూపర్‌వైజర్ బాలకోటయ్య, హెల్త్ అసిస్టెంట్ దరియా, హాస్టల్ వార్డెన్స్ రాఘవులు, సత్యనారాయణ, ఆశా కార్యకర్త భవాని, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

ప్రజాశక్తి-ఒంగోలుసిటీ

మున్సిపల్ కార్మికులందరినీ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని, సమ్మె కాలపు వేతనాలు విడుదల చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో 11వ ప్రకాశం జిల్లా మహాసభ సంఘ అధ్యక్షుడు కె.సుబ్బారాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కోవిడ్ సమయంలో పనిచేసిన కార్మికులకు కలెక్టర్ ఇచ్చిన హామీ ప్రకారం రూ.18,000 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.

నూతన జిల్లా కమిటీ ఎన్నిక

జిల్లా గౌరవాధ్యక్షుడిగా చీకటి శ్రీనివాసరావు, అధ్యక్షుడిగా కె.సుబ్బరాయుడు,ప్రధాన కార్యదర్శులుగా కొర్నేపాటి శ్రీనివాసరావు, కె.సామ్రాజ్యం, ఇట్టా నాగయ్య, ఏడుకొండలు ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా టి.విజయమ్మ, బి. కోటేశ్వరరావు, సిహెచ్.ప్రసాద్, పి. పద్మ, బి. భారతి ఎన్నికయ్యారు. మొత్తం 23 మంది సభ్యులతో కొత్త కమిటీని ఎన్నుకున్నారు. అందులో 10 మంది ఆఫీస్ బేరర్స్, 13 మంది కమిటీ సభ్యులు ఉన్నారు. మహాసభలో మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా కమిటీ సభ్యులు రంపతోటి శ్రీనివాస రావు ప్రవేశ పెట్టిన 11 తీర్మానాలను సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

చీకటి శ్రీనివాసరావు

కె.సుబ్బారాయుడు

కె.శ్రీనివాసరావు

తీర్మానాలు ఇవే..

మున్సిపల్ కార్మికులందరినీ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి. సమ్మె కాలపు వేతనాలు విడుదల చేయాలి.పిఎఫ్ సమస్యలు పరిష్కరించి,ఇఎస్ఐ కార్డులు అందించాలి. అన్ని సంక్షేమ పథకాలను కార్మికులకు వర్తింపజేయాలి. సేఫ్టీ మెటీరియల్, పనిముట్లు, మస్టర్ పాయింట్ల వద్ద తాగునీరు, టాయిలెట్ సౌకర్యాలు కల్పించాలి. రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు నిలిపివేయాలి. నిలిపివేసిన మేస్త్రీలను తిరిగి పనిలోకి తీసుకోవాలి. కార్మికుల సంఖ్యను పెంచి పనిభారం తగ్గించాలి. కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసిన కార్మికులకు వాగ్దానం చేసిన వేతనాలను చెల్లించాలని తీర్మానించారు. ఈ తీర్మానాలు మున్సిపల్ కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి దిశానిర్దేశకంగా నిలుస్తాయని మహాసభ స్పష్టంచేసింది.

సౌకర్యాలు కల్పించాలి : ఎస్‌పి

ప్రజాశక్తి- కొత్తపట్నం

వినాయక విగ్రహాల నిమజ్జనానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎస్‌పి ఎఆర్. దామోదర్ అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంది అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచనలు చేశారు. మండల పరిధిలోని పల్లెపాలెం వద్ద సముద్ర తీరాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ వాతావరణం సరిగా లేని కారణంగా సముద్రంలో అలలు ఎగసిపడుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు సముద్రం లోపలికి వెళ్లకుండా పోలీసు వారి సహాయంతో నిమజ్జనం నిర్వహించుకోవాలన్నారు. నిరంతరం ఐదు డ్రోన్ కెమెరాలతో నిమజ్జనాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. తీరంలో నిరంతరం పారిశుధ్య పనులు చేయించాలని పంచాయతీ కార్యదర్శి సంపత్‌కు సూచించారు.ట్రాఫిక్ సమస్యలు లేకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దిశ డిఎస్‌పి రమణ కుమార్, టూ టౌన్ సిఐ మేడా శ్రీనివాసరావు, ఎస్‌బి సిఐ రాఘవేంద్రరావు, కొత్తపట్నం ఎస్ఐ సుధాకర్, చీమకుర్తి ఎస్ఐ కష్ణయ్య ,మెరైన్ ఎస్ఐ సుబ్బారావు ,పంచాయతీ కార్యదర్శి సంపత్ ,మత్స్యకార నాయకులు పిన్ని దేవప్రసాద్, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

మాతృభాష అభివృద్ధికి కృషి చేయండి : జేసీ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మాతృభాష తెలుగు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయా లని సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకష్ణ పిలుపునిచ్చారు. తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి జేసీ, డిఆర్‌ఒ బి.చిన ఓబులేసు, ఇతర అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి రవి, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గిడుగు రామమూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జేసీ

మాతృ భాషకు పట్టం కట్టినప్పుడే జీవితం వెలుగుల మయమవుతుందని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పొన్నూరు వేంకట శ్రీనివాసులు తెలిపారు. మాతృ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక రంగారాయుడు చెరువు వద్ద ఉన్న శ్రీకృష్ణదేవరాయులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పొన్నూరు వేంకట శ్రీనివాసులు మాట్లాడుతూ స్వాతంత్రోద్యమం తర్వాత భాషా స్వేచ్ఛ కోసం జరిగిన ఉద్యమానికి రథసారథి గిడుగు రామ్మూర్తి పంతులని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెళ్ళూరు వెంకటేశ్వర్లు, కరవది సుబ్బారావు, సాహితీవేత్తలు, కవులు పాల్గొన్నారు.

మద్దిపాడులో అ ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

ఒంగోలు సిటీ : ఒంగోలు బండ్లమిట్ట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాటలు, పద్యాలు, భరతనాట్యం, ఫోక్ డాన్స్ లతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి చంద్రమౌళేశ్వరరావు, మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి మామిల్లపల్లి శ్రీనివాసరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.కష్ణకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లా రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి పంతులు 162వ జయంతి, తెలుగుభాషా దినోత్సవాన్ని జిల్లా గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు తల్లి, ఎర్రన, జాషువా విగ్రహాలకు పూలమాలలతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి జివి.శివారెడ్డి మాట్లాడుతూ వ్యావహారిక భాషోద్యమానికి గిడుగు చేసిన కృషిని స్మరించారు. అనంతరం కవులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్త డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ. డాక్టర్ నూనె అంకమ్మరావు, కుర్రా ప్రసాద్ బాబు, కవులు, కవయిత్రులు పాల్గొన్నారు.

టంగుటూరు : జరుగుమల్లి మండలం చిర్రి కూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాతభాషా, క్రీడా దినోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జూనియర్ సహాయకుడు జిల్లెల్ల వరప్రసాద్‌కు శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.అనురాధ మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ హాకీ మాంత్రికుడని, గొప్ప క్రీడాకారుడని కొనియాడారు.

అనంతరం విద్యార్థులకు వ్యాసరచన ,వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు జివి. మాల్యాద్రి, పి. వెంకట్రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి : తెలుగు భాషా దినోత్సవం, క్రీడా దినోత్సవం సందర్భంగా బండ్లమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి భాస్కరశాస్త్రి, బయాలజీ ఉపాధ్యాయురాలు విశ్వభారతి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విశ్వభారతి, సింగయ్య, బ్రహ్మయ్య, సోమా శ్రీనివాసరావు, యుగంధర్, ఉషావాణి, శ్యామల పాల్గొన్నారు.

మద్దిపాడు : తెలుగు మాటను, తెలుగు హుందా తనాన్ని నిత్య వ్యవహారంలో నిలబెట్టి, తెలుగు భాషలోని అందాన్ని ఆకతిని తెలియజేసిన మహనీయుడు గిడుగు రామమూర్తి అని ఇనమనమెల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం నాగ కళ్యాణి పేర్కొన్నారు. గిడుగు జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు భాషా ఉపాధ్యాయులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గాదంశెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ ఏ కొద్దిమందికో పరిమితమైన చదువు అందరికీ అందుబాటులోకి తెచ్చిన మహనీయుడు గిడుగు రామమూర్తి అని అన్నారు. అనంతరం విద్యార్థులకు తెలుగుపై వ్యాసరచన, చిత్రలేఖనం, కవిత పఠనం, వక్తృత్వ, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శోభారాణి, జయలక్ష్మి, ఐజాక్, జగన్మోహన్, రజనీకుమారి, శేఖర్ రెడ్డి, శేషారావు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న మైనంపాడు డైట్ అధ్యాపకులు రామకృష్ణరెడ్డి

విద్యార్థులను అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి - అద్దంకి

విద్యార్థుల అవసరాలు, సామర్థ్యాలను ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మైనంపాడు డైట్ అధ్యాపకులు రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని చక్రాయపాలెం మోడల్ ప్రైమరీ స్కూల్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఎంఇఒ కెవి శ్రీనివాసరావు ఉన్నారు. పాఠశాల పరిసరాలు, విద్యార్థుల సంఖ్య, హాజరు, కనీస అభ్యసన సామర్థ్యాలు, బోధనోపకరణాల వినియోగం, డిజిటల్ బోర్డులు, ఫౌండేషన్ అండ్ లిటరసీ కార్యక్రమాలు, టీచర్ హ్యాండ్ బుక్, మూల్యాంకన పుస్తకాలు, సిలబస్ సమగ్రంగా పరిశీలించారు. పాఠశాల నిర్వహణ, బోధన, ఎన్రోల్మెంట్ పెరుగుదల పట్ల సంతృ వ్యక్తపరిచారు. కార్యక్రమంలో సిఆర్పి రామకృష్ణ పాల్గొన్నారు.

అన్నదానం ప్రారంభిస్తున్న జాన్ మోహన్ కుమార్

అన్నదానం

ప్రజాశక్తి - బాపట్ల

వినాయక చవితి సందర్భంగా భావపురి రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని పాత ఎంపిడిఒ కార్యాలయం స్థలంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద శుక్రవారం అన్నదానంను సబ్ రిజిస్ట్రార్ జాన్ మోహన్ కుమార్ ప్రారంభించారు. శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పూజలు చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు బొట్టు కృష్ణ, ఉపాధ్యక్షుడు నర్రా శ్రీనివాసరావు, కార్యదర్శి మువ్వా రమేష్ బాబు, సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, కోశాధికారి ఒంగోలు రత్తయ్య, గౌరవ అధ్యక్షులు తిమ్మిరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న మహేంద్రనాథ్

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని దేశాయిపేటలోని బాల గణపతి సేవా సమాజం, పేరిశెట్ల శ్రీహరి బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతిని టిడిపి అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ శుక్రవారం దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్ధనరావు, పేరిశెట్ల శ్రీహరిబాబు, వెంగళ భరత్ బాబు, మాచర్ల సాంబశివరావు, బట్ట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఏఎంసి ఆధ్వర్యంలో సంత

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక ఎఎంసి పరిధిలోని మార్కెట్ యార్డులు అద్దంకి, మేదరమెట్ల, జె పంగులూరు మండలాల్లోని అన్నగారి సంత వారంలో ఒకరోజు నిర్వహిస్తున్నట్లు ఎఎంసి చైర్మన్ తెలిపారు. అద్దంకిలో ఆదివారం, మేదరమెట్లలో బుధవారం, జె పంగులూరులో శుక్రవారం సంత నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు పండించిన కూరగాయలు, పండ్లు వగైరాలు తీసుకువచ్చి రిటైల్‌గా అమ్ముకోవచ్చని తెలిపారు. ఎఎంసి పాలకవర్గం ప్రతి సంత రోజు ముందుగానే రైతులతో చర్చించి రైతులు, వినియోగదారులకు అనువుగా ఉండేలా ప్రకటించనున్నదని తెలిపారు. కొందరు అమ్మకందారులు పాలకవర్గం ప్రకటించిన రేట్ల కన్నా ఎక్కువ ధరలకు అమ్ముతున్నట్లు తెలియడంతో ఎఎంసి పాలకవర్గం ఈ సంత నిర్వహిస్తున్నారు. రైతులు, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

మాట్లాడుతున్న హెచ్‌ఎం శ్రీనివాసమూర్తి

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని బొమ్మనంపాడు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం సిహెచ్‌వి శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ అర్థం గాని గ్రాంధిక భాష అవసరం లేదని, ప్రజలు మాట్లాడే వ్యావహారిక భాష కోసం పోరాడి సాధించిన పిడుగు గిడుగు వారని ఆదర్శంగా తీసుకుని మన మాతృభాష కోసం కృషి చేయాలని కోరారు. తెలుగు భాషోపాధ్యాయులు జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి మాట్లాడుతూ తెలుగు భాష కోసం అవిరళ కృషి చేసిన గిడుగు రామమూర్తి పంతులు, గురజాడ అప్పారావు బాల్యం నుండి మంచి స్నేహితులు ఇద్దరూ వ్యావహారిక భాష కోసం పోరాడారని అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు కె సుబ్బారావు మాట్లాడుతూ 8 ఒలింపిక్స్‌లో 7 సార్లు గోల్డ్ కప్ సాధించడంలో మేజర్ ధ్యాన్ చంద్ కృషి ఎంతో వుందని, హాకీ మాంత్రికుడుగా పేరుపొందిన ధ్యాన్ చంద్ పుట్టిన రోజును జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసి చైర్మన్ కంచర్ల అనిత, ఉపాధ్యాయులు హజ్రత్ అలీ, డి నాగేశ్వరరావు, చక్రపాణి యాదవ్, కెఎన్‌జి శ్రీను, మేదరమెట్ల శ్రీనివాసరావు, పి వెంకటరావు పాల్గొన్నారు.

వేటపాలెం : స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా, తెలుగు బాషా దినోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్, వ్యవహారిక

బాపట్లలో గిడుగు చిత్రపటానికి నివాళి

తెలుగు భాషకు విశేషంగా కృషిచేసిన గిడుగు రామమూర్తి చిత్రపటాలకు నివాళులర్పించారు. ఇన్చార్జి హెచ్‌ఎం ఉమ్మిటి వేణుగోపాలరావు మాట్లాడుతూ 1928, 32, 36 ఒలింపిక్స్ పోటీల్లో హాకీలో మన దేశానికి వరుసగా మూడుసార్లు స్వర్ణ పతకాలు సాధించడంలో ధ్యాన్ చంద్ కీలక పాత్ర వహించారని అన్నారు. క్లిష్టమైన గ్రాంథిక తెలుగును సామాన్య ప్రజలు కూడా మాట్లాడే విధంగా ఆధునిక వ్యవహారిక తెలుగును ప్రోత్సహించడంలో గిడుగు రామమూర్తి కృషి అమోఘమని అన్నారు.

పంగులూరు : మండలంలోని కొండమంజులూరు పీఎంశ్రీ జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం ఇమ్మడిశెట్టి అనిత, ఉపాధ్యాయులు అక్కారావు, నరసింహారావు, పిడి హనుమయ్య తెలుగు భాష గొప్పతనం, గిడుగు రామమూర్తి పంతులు, ధ్యాన్ చంద్ గొప్పతనం వివరించారు.

ఇంకొల్లు : మండలంలోని ఇడుపులపాడు విద్యాపరిషత్ ఉన్నత పాఠశాల్లో తెలుగు భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం పిడపర్తి పేరిరెడ్డి గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేశారు.

బాపట్ల : తెలుగు వ్యవహారిక భాష కోసం పరితపించిన తెలుగు భాష ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రజాకవి వైద్య విద్వాన్ ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ గిడుగు లిపి లేని సవర భాషకు లిపిని కనుగొన్నారని తెలిపారు. సవర భాష నిఘంటువు కూడా తయారు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ, ఎం జాకబ్, మర్రి మాల్యాద్రిరావు, దగ్గుమల్లి శామ్యూల్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కె కాళిదాసు పాల్గొన్నారు.

పర్చూరు : తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గిడుగు వెంకట రామమూర్తి పంతులు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలతో అలరించారు. తెలుగు భాష గొప్పదనాన్ని ఎంఈఓ శివ కోటేశ్వరావు, వెంకట రామయ్య వివరించారు. విద్యార్థులు కవుల చిత్రపటాలతో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగిరెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు పోలిశెట్టి హనుమంతరావు, పిఎస్ మోడల్ స్కూల్ హెచ్‌ఎం నాగమణి, ప్రసాద్, కెడివి ప్రసాద్, సుబ్బారావు, కిషోర్, నాగలక్ష్మి, శివ శాస్త్రి, వైఆర్ హై స్కూల్ హెచ్‌ఎం ఈదర రాజశేఖర్ పాల్గొన్నారు.

వేటపాలెం : మండలంలోని దేశాయిపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల్లో పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం డాక్టర్ నారాయణస్వామి, పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడారు. పాఠశాల్లో 10వ తరగతి విద్యార్థులకు బెంచిలు ఏర్పాటుకు రూ.లక్ష అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పిఇటి మౌనిక, తెలుగు పండిట్ శ్రీనివాసరావు, సంఘం సహాయ కార్యదర్శి నాగాంజనేయులు, శరత్ బాబు పాల్గొన్నారు.

సంతమాగులూరు : మండలంలోని కుందుర్రు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో హెచ్‌ఎం ధారా బాలయ్య ఆధ్వర్యంలో హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్, తెలుగు భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి జన్మదినం సందర్భంగా తెలుగు భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇరువురి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రతి కుటుంబానికీ బ్యాంకు సేవలు

ఆర్‌బిఐ రీజనల్ మేనేజర్ మహానా

ప్రజాశక్తి - వేటపాలెం

ప్రజలందరికీ ఆర్థిక సేవలు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆర్‌బిఐ ఎపి రీజినల్ జనరల్ మేనేజర్ మహానా అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక కేంద్రీకృత శిబిరం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ప్రతి కుటుంబానికి బ్యాంక్ ఖాతా, డిజిటల్ లావాదేవీలు, బీమా, పెన్షన్, రుణ సౌకర్యాలు పొందేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జీరో బ్యాలెన్స్, ఎటువంటి చార్జీలు లేకుండా పిఎంజెడివై ఖాతా తెరవడం, రూ.2లక్షల ప్రమాద బీమాతో ఉచిత డెబిట్ కార్డు ఏడాదికి కేవలం రూ.436 ప్రీమియంతో రూ.2లక్షల జీవిత బీమా, పీఎం జీవన్ జ్యోతి బీమా యోజనలో ఏడాదికి కేవలం రూ.20 ప్రీమియంతో రూ.2లక్షల ప్రమాద బీమా కవర్ కోసం పీఎం సురక్ష బీమా యోజనలో నమోదు చేసుకోవాలని సూచించారు. నెలకు రూ.వెయ్యి నుండి రూ.5వేల వరకు హామి ఇవ్వబడిన పెన్షన్ కోసం అటల్ పెన్షన్

మాట్లాడుతున్న ఆర్‌బిఐ ఆర్‌ఎం మహానా

యోజనకు సభ్యత్వం తీసుకోవాలన్నారు. 10 లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాల క్రితం తెరిచిన సేవింగ్స్ ఖాతాలు పీఎం జేడీవై ఖాతాలకు పనిచేయని ఖాతాలకు కూడా మీ రీ ఈకేవైసీ పూర్తి చేయించుకోవాలని సూచించారు. డిజిటల్ మోసాల నుండి ఎలా రక్షించుకోవాలో ఆర్బిఐ క్లెయిమ్ చేయని డిపాజిట్‌కు బదిలీ చేయబడిన డబ్బును ఎలా క్లెయిమ్ చేసుకోవాలో అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో క్రెడిట్ విభాగం చీఫ్ మేనేజర్ ఎం సంపత్, ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ నోడల్ ఆఫీసర్ మహేంద్ర, వెలుగు సిసీలు, యానిమేటర్లు పాల్గొన్నారు.

దమ్ము చక్రాలతో రోడ్డుపైకొస్తే చర్యలు

ప్రజాశక్తి - నగరం

దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు రోడ్డుపై ప్రయాణించడం వలన రోడ్డులు దెబ్బ తింటున్నాయని, రోడ్డుపై ప్రయాణించేప్పుడు సాధారణ టైర్లతో మాత్రమే ప్రయాణించాలని ట్రాక్టర్ యజమానులను డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ టికె పరంధామరెడ్డి కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో రహదారులపై దమ్ము చక్రాలతో తిరుగుతున్న ట్రాక్టర్లను ఆపి రైతులకు సూచనలు చేశారు. వరి నాట్ల సీజన్లో ఎక్కువగా ట్రాక్టర్ యజమానులు ఈ పొరపాటు చేస్తున్నారని అన్నారు. పొలం గట్టు వరకు సాధారణ టైర్లతో ప్రయాణించి పొలంలో దిగే ముందు దమ్ము చక్రాలు మార్చు కోవాలని చెప్పారు. పని ముగిసిన వెంటనే తిరిగి సాధారణ టైర్లను మార్చుకొని

ట్రాక్టర్ యజమానులకు సూచనలు చేస్తున్న ఆర్‌టిఒ

మాత్రమే రోడ్లపైకి రావాలని కోరారు. తప్పని సరి పరిస్థితుల్లో సేఫ్టీ మెటల్ రింగ్ వినియోగించాలని సూచించారు. దమ్ము చక్రాలతో రోడ్ల మీద పట్టుబడితే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీలు కొనసాగిస్తామని తెలిపారు.

మాట్లాడుతున్న డాక్టర్ అనగాని హరికృష్ణ

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

ప్రజాశ - నగరం

శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల్లో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎంపికై కళాశాలకు పేరు, ప్రతిష్టలు తీసుకువస్తున్నారని అభినందించారు. క్రీడల వల్ల విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చియ్యచౌదరి మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసికంగా దృఢత్వాన్ని చేకూరుస్తాయని అన్నారు. ఆటల్లో ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ పి శ్రీనివాసరావు, పి వెంకట నారాయణ, ఆర్ ప్రసన్న బాబు, ఎన్‌సిసి ఆఫీసర్, వ్యాయామ అధ్యాపకులు ఊడా సాంబమూర్తి పాల్గొన్నారు.

అద్దంకి : మండలంలో 29వ జాతీయ క్రీడాదినోత్సవం హెచ్‌ఎం పి గంగాధరరావు అధ్యక్షతన నిర్వహించారు. గిడుగు రామూర్తి, మేజర్ ధ్యానచంద్ చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలుగు భాషా పండితులు విఎస్ మూర్తి, ప్రతాప్, జి కామేశ్వరమ్మ, పిచ్చయ్య, పిఇటి యు మధుబాబు, యు రవి, కె సునీత, రమేష్ పాల్గొన్నారు.

రేపల్లె : మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా ఎబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వ్యాయామ విద్యా విభాగం ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ రవిచంద్ర కుమార్ మేజర్ ధ్యాన్ చంద్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ధ్యాన్ చంద్ జీవిత విశేషాలు విద్యార్థులకు వివరించారు. కార్యమంలో బి కోటేశ్వరరావు, కె బాల గురవయ్య పాల్గొన్నారు.

ఆరు నెలల్లో అభివృద్ధి చేసి చూపిస్తాం

- ప్రశాంతంగా ముగిసిన కౌన్సిల్ సమావేశం
- ఒక అంశం మినహా 28 అంశాలు ఆమోదం
- చైర్మన్ మించాల సాంబశివరావు

ప్రజాశక్తి - చీరాల

రాజకీయాలకు అతీతంగా పట్టణంలోని 33 వార్డులు అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో శాసన సభ్యులు కొండయ్య సూచించారని చైర్మన్ మించాల సాంబశివరావు అన్నారు. స్థానిక కౌన్సిల్ హాలులో శుక్రవారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. గత నాలుగేళ్లలో జరగని అభివృద్ధిని ఇప్పుడు ఆరు నెలల్లో చేసి చూపిస్తామిన అన్నారు. ప్రజలకు తమ పరిపాలనపై నమ్మకం కలిగేలా చేస్తామని అన్నారు. అజెండాలోని 29 అంశాల్లో ఒక్క అంశం మినహా 28అంశాలు ఆమోదించారు. సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన అంశాలకు సమాధానం చెప్పారు. వైపిసి కౌన్సిలర్ జైసన్ బాబు మాట్లాడుతూ తమ వార్డులో సమస్యలపై అనేక మార్లు అధికారులు, చైర్మన్ దృష్టికి తెలుకొచ్చామని అన్నారు. అయినా పరిష్కారం కావడంలేదని అన్నారు. అన్ని వార్డులపై సమదృష్టితో ఉండాలని కోరారు. అత్యవసర సమావేశంలో ప్రవేశపెట్టిన కుందేరులో గుర్రపు డెక్క తొలగింపునకు రూ.40లక్షలు కేటాయించాలన్న ఎమ్మెల్యే కొండయ్య ప్రతిపాదనకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశం అనంతరం చైర్మన్ సాంబశివరావు మాట్లాడుతూ గత కౌన్సిల్ సమావేశాలకు బిన్నంగా సమావేశాల హుందాగా, ప్రజల నమ్మకాన్ని పెంచేలా నడుస్తున్నాయని అన్నారు. సమావేశంలో కమిషనర్ అబ్దుల్ రషీద్, డిఈ రఘురాం, మేనేజర్ శ్రీనివాసన్, సీనియర్ అసిస్టెంట్ సుచ్చేంద్ర పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చైర్మన్ మించాల సాంబశివరావు

నామినేటెడ్ పదవుల్లో మహిళలకు ప్రాధాన్యం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నామినేటెడ్ పదవుల లో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే నివాసంలో కొత్తగా ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్, మానిటరింగ్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలుగా నియమితులైన పొన్నర్సు సునీత శుక్రవారం ఒంగోలు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ జిల్లాలో దళిత గిరిజనుల సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పార్టీలకు అతీతంగా దళిత గిరిజనులకు సేవలు అందించి ప్రభుత్వానికి ,పార్టీకి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే దామచర్ల ఆకాంక్షించారు.

నియామక పత్రాలు అందజేస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

ఐదుగురికి ఎఒలుగా ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లా పరిషత్ పరిధిలోని వివిధ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఐదుగురు సీనియర్ సహాయకులకు పరిపాలనాధికారులుగా పదోన్నతి కల్పించారు. జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ నియామక పత్రాలు తన ఛాంబర్‌లో శుక్రవారం అందజేశారు. చీమకుర్తి మండలం ప్రజాపరిషత్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కె శ్రీదేవిని వేటపాలెం ఏఒగా, సంతనూతలపాడు సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బి శకుంతలను పర్చూరు ఏఒగా, పెద్దారవీడు సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎం జాఫర్ అలీ బేగ్‌ను అదే మండల ఏఒగా నియమించారు. ఒంగోలు పిఐయు (పంచాయతీరాజ్) డివిజన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న డిఎస్ మనోహర రావును కనిగిరి ఏఒగా, ఒంగోలు పిఐయు (పంచాయతీ రాజ్) డివిజన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పి శ్రీనివాసులును సిఎస్‌పురం ఎఒగా నియమించారు. కార్యక్రమంలో జడ్పీ సిఈఒ బి చిరంజీవి, డిప్యూటీ సిఈఒ పి బాలమ్మ, పరిపాలనాధికారి చల్లా శ్రీనివాస్ కుమార్ పాల్గొన్నారు.

యువత సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలలోని అనంతవరం పడమటి బజార్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో విగ్రహం ఏర్పాటు చేశారు. యువకులు ఏర్పాటు చేసిన కార్యక్రమాలు భక్తులను అలరిస్తున్నాయి. విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తామని తెలిపారు. పోపూరి సోమయ్య, పోపూరి సూర్యనారాయణ, శివనాగమల్లేశ్వరరావు, రాజశేఖరారావు, అఖిల్, జానకి సుబ్బారావు, హరిబాబు, పూజారి లక్ష్మినారాయణ, భార్గవ్, ప్రసాద్, వెంకటేష్, పోపూరి రామకృష్ణ, హరికృష్ణ, సుధీర్, పవన్, శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

మాతృభాషకు పట్టం కట్టాలి..

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మాతృ భాషకు పట్టం కట్టినప్పుడే జీవితం వెలుగుల మయం అవుతుందని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు తెలిపారు. మాతృ భాషా దినోత్సవం సందర్భంగా స్థానిక రంగారాయుడు చెరువు వద్ద ఉన్న శ్రీకృష్ణ దేవరాయులు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన నిర్వహించిన భాషోద్యమ ఫలితం ఎందరినో అక్షరాస్యులను చేసిందన్నారు. ప్రపంచీకరణ ప్రభావంతో అంతరించిపోతున్న తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగు వారిపై ఉందన్నారు. పరాయి భాషలను గౌరవిస్తూనే తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటినప్పుడే గిడుగు రామ్మూర్తి పంతులుకి మనమిచ్చే ఘనమైన నివాళి అని తెలిపారు. కార్యక్రమంలో పెళ్ళూరు వెంకటేశ్వర్లు, కరవది సుబ్బారావు, సాహితీవేత్తలు, కవులు పాల్గొన్నారు.

గిడుగు రామమూర్తికి నివాళి అర్పిస్తున్న ప్ర.ర.సం రచయితలు

వ్యాయామ ఉపాధ్యాయులకు సన్మానం

పిఇటి గోపిని సన్మానిస్తున్న డిఇఒ పురుషోత్తం

ప్రజాశక్తి - కర్లపాలెం

జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపికైన మండలంలోని చింతాయపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల పిఇటి గోపిని డిఇఒ ఎస్ పురుషోత్తం శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ 2024-25కు 50మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో పాల్గొని బంగారు, రాజక పతకాలు కైవసం చేసుకుని ఒకరు జాతీయ స్థాయిలో పాల్గొనటం వలన కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అవార్డు అందజేసినట్లు తెలిపారు. చీరాల డిప్యూటి డీఈఓ పాల్గొన్నారు.

బాపట్ల : జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ స్మారక స్పోర్ట్స్ ఎక్స్ లెన్స్ అవార్డు మున్సిపల్ హై స్కూల్ పిఇటి కత్తి శ్రీనివాసరావుకు డిఈఓ ఎస్ పురుషోత్తం అందజేశారు. స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాల్లో జరిగిన సభలో అవార్డు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బి రాజశ్రీ, పిఈటి కరిముల్లా పాల్గొన్నారు.

చెరుకుపల్లి : క్రీడా పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యం వెలికి తీయడంతోపాటు శారీరక దృఢత్వం పెంపొందిస్తుందని జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్ఎం కాటూరి లక్ష్మీనారాయణ అన్నారు. విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. గిడుగు రామమూర్తి చిత్రపటానికి నివాళి అర్పించారు. విశ్రాంత పిఇటి కాటూరి వెంకటరావు, ఉల్లంగుంట వెంకటేశ్వరరావు, నాగమల్లేశ్వరరావును సన్మానించారు.

బాపట్ల పిఇటి శ్రీనివాసరావును సన్మానిస్తున్న డిఇఒ



విశ్రాంత ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

సేంద్రీయ యాజమాన్య పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి - పంగులూరు

సారవంతమైన నేలల కోసం సేంద్రియ ఎరువుల వాడకం మంచిదని ఎఒ డి సుబ్బారెడ్డి రైతులకు సూచించారు. మండలంలోని కొండమూరు సచివాలయం వద్ద ప్రకాశం ఆత్మ సౌజన్యంతో రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ప్రతి రైతూ భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వాడాలని చెప్పారు. ప్రకృతి వ్యవసాయ విభాగం నుండి శిరీష, సర్పంచి శివ పార్వతి మాట్లాడారు. సమావేశంలో కాటా అంజయ్య, మక్కేన శ్రీనివాసరావు, రైతు సేవ కేంద్ర అధికారులు మస్తాన్, సాయి కృష్ణ, మస్తానయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పంగులూరు ఎఒ సుబ్బారెడ్డి

పర్చూరు : ఎమ్మార్పీ ధర కంటే అధికంగా అమ్మితే ఎరువుల షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎఒ కె భాస్కరరావు హెచ్చరించారు. మండలంలోని చెరుకూరు ఎరువులు దుకాణాలను శుక్రవారం తనిఖీ చేశారు. దుకాణాల్లో ఎరువల నిల్వలు పరిశీలించారు.

మాట్లాడుతున్న రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి

రీ సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భూముల రీ సర్వే పారదర్శకంగా నిర్వహించాలని రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి సూచించారు. స్థానిక తహశీల్దరు కార్యాలయంలో ఆమె రెవెన్యూ సర్వే అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈపాటికే రెండు విడతలు రీ సర్వే నిర్వహించినట్లు తెలిపారు. మిగిలిన గ్రామాల్లో 3వ విడత రీ సర్వే పట్ల అధికారులు, సిబ్బంది రైతుల సమన్వయంతో తప్పులు లేకుండా పూర్తి చేయాలని చెప్పారు. సర్వే జరిగే గ్రామాల్లో ముందుగా టాం టాం నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దారు మేక శ్రీనివాసరావు, డిప్యూటీ తహశీల్దారు ఎ శాంతలక్ష్మి, ఆర్ఐ శివరామకృష్ణ, ఫనికుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు గ్లాసులు అందజేస్తున్న దృశ్యం

పూర్వ విద్యార్థిని వితరణ

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని పందిళ్ళపల్లి హైస్కూల్లో విద్యార్థులకు రాగి జావ తాగేందుకు పూర్వ విద్యార్థిని గుత్తి మేఘన 250 గ్లాసులు బహుకరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం తలమల దీప్తి మాట్లాడుతూ సాఫ్ట్ వేర్ ఇంజీరుగా పని చేస్తూ దాతృత్వం ప్రదర్శించడం గొప్ప విషయమని అభినందించారు. పూర్వ విద్యార్థిని మేఘనను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో లలితా పరమేశ్వరి, కె శ్రీనివాసరావు, సూర్యనారాయణ, సిహెచ్ భవాని, పి చైతన్య, ప్రసన్నాంజనేయులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని యనమదలలోని పలు ప్రదేశాలను ఎంపిడిఒ హాకిబ్ జావీద్, డిప్యూటీ ఎంపిడిఒ టివి కృష్ణ పరిశీలించారు. గ్రామంలో ఇటీవల ఫీవర్ కేసు నమోదైన గృహాన్ని సందర్శించారు. గ్రామంలోని వీధులు, మురుగు కాలువలు పరిశీలించి, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలు గుర్తించి హెల్త్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఇంటింటి సర్వే పరిశీలన చేశారు. పంచాయతీ కార్యదర్శి ఎ రాణి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వై వెంకటేష్, సచివాలయం మహిళ పోలీసు కె కవిత, నాయకులు నారాయణ స్వామి పాల్గొన్నారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - బట్టిప్రోలు

మండలంలోని అద్దేపల్లికి చెందిన రంగిశెట్టి జయచంద్రావు (55) పొలంలో కూలీలకు మంచినీళ్లు తీసుకొని జాతీయ రహదారిపై వెళుతున్నాడు. ఈ క్రమంలో చెరుకుపల్లి నుండి పెనుమూడి వైపు వేగంగా వెళుతున్న కారు ఢీ కొనడంతో మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె వైద్యశాలకు తరలించారు. మృతుని భార్య అన్నపూర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎం శివయ్య తెలిపారు. మృతునికి భార్య, ఇరువురు కుమార్తెలు ఉన్నారు.

రైతులకు ఎరువులు పంపిణీ

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని క్రాప గ్రామం రైతు సేవ కేంద్రంలో రైతులకు ఎఒ వి నరేంద్రబాబు ఆధ్వర్యంలో యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఎరువులు ఉన్నాయని తెలిపారు. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. కార్యక్రమంలో ఎఇఒ బి వంశీ, విఎఎ బి సాంబ నాయక్ పాల్గొన్నారు.

కాలుష్యాన్ని తగ్గించాలి : జేసీ

ప్రజాశక్తి -మద్దిపాడు

జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ మద్దిపాడు మండలంలో శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. తొలుత సీతారాంపురం గ్రామంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకును తనిఖీ చేశారు. కాలుష్యం తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని బంక్ యజమానులకు చెప్పారు. ఈ సందర్భంగా పెట్రోల్, డీజిల్ నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం మద్దిపాడు లోని రేషన్ షాపును సందర్శించి రేషన్ స్టాక్ రిజిస్టర్స్ ను బియ్యం నాణ్యతను పరిశీలించారు. అనంతరం వెల్లంపల్లిలోని నందిని ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. ఎరువులు, పురుగు మందుల స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్ లను పరిశీలించారు. జెఎంఆర్ సినిమా థియేటర్‌ను తనిఖీ చేసి ప్రేక్షకులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు. జేసీ జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి స్వర్ణలత, డిప్యూటీ తహశీల్దారు అజయ్ రెడ్డి, ఫుడ్ఇన్‌స్పెక్టర్ వంశీ, సివిల్ సప్లై అధికారులు ఉన్నారు.

మద్దిపాడులో పెంట్రోల్ బంకును తనిఖీ చేస్తున్న జేసీ గోపాలకృష్ణ

నాగులుప్పలపాడు : నాగులుప్పలపాడులోని బాలాజీ పెట్రోల్ బంకును తహశీల్దారు ప్రవీణ్ కుమార్ శుక్రవారం పరిశీలించారు . ఈ సందర్భంగా పెట్రోల్ నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం రికార్డులు పరిశీలించారు వినియోగ దారులకు ఎటువంటి కల్తీలేకుండా నాణ్యమైన పెట్రోల్ డీజల్ అందచేయాలన్నారు. అనంతరం మద్దిరాలపాడులో వాటర్ ప్లాంట్ ను తనిఖీ చేశారు. ఉప్పుగుండూరు గ్రోమోర్ దుకాణంలో ఎరువుల స్టాకును పరిశీలించారు.ఒమ్మెవరంలోని 43 వ నెంబరు రేషన్ షాపును పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమేష్ , విఆర్ఒలు భవాణి, మాధవి, సుబ్బరామయ్య, ఎర్రసుబ్బయ్య, వ్యవసాయ అసిస్టెంట్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

టంగుటూరు : వాహన చోదకులకు నాణ్యమైన పెట్రోలు అందించాలని జరుగుమల్లి తహశీల్దారు పి.మురళీ తెలిపారు. జరుగుమల్లి మండలం చిరికూరపాడు గ్రామంలోని పెట్రోలు బంకును శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెట్రోలు నాణ్యతను పరిశీలించారు. పెట్రోలు బంకు వద్ద వినియోగదారులకు మరుగుదొడ్డి సౌకర్యం కల్పించాలన్నారు. అనంతరం పాలేటిపాడు, తూమాడు గ్రామాలలోని చౌకధరల దుకాణాలను పరిశీలించారు. తహశీల్దారు వెంట డిప్యూటీ తహశీల్దారు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

మాజీ మంత్రి సురేష్‌కు సన్మానం

ప్రజాశక్తి-టంగుటూరు

వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా బొట్ల రామారావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా బొట్ల రామారావు మాజీ మంత్రి, వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి ఆదిలమూలపు సురేష్‌ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. తనకు పదవి వచ్చేందుకు కృషి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మల్లవరపు కోటిరెడ్డి , జిల్లా బూత్ కమిటీ అధ్యక్షుడు పుట్టా వెంకట్రావు , కాకుటూరివారిపాలెం గ్రామ నాయకులు బ్రహ్మయ్య, తొట్టెంపూడి సురేష్, మండల నాయకులు దుగ్గిరాల పేర్రాజు, తన్నీరు వీరనారాయణ పాల్గొన్నారు.

మాజీ మంత్రి సురేష్‌ను సన్మానిస్తున్న బొట్ల రామారావు